## మే4న మిర్యాలగూడలో

# ప్రగతి సంబురాలు

◆ డిసిసి ప్రధాన కార్యదర్శి బాలు, టౌన్ కాంగ్రెస్ చీఫ్ నూకల



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 27:-** కాంగ్రెస్ పార్టీ 16 నెలల ప్రగతి సంబురాలు మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ స్థాయి సంబురాలు మే 4న స్థానిక ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం స్థానిక చిలుకూరు బాలు ఇంట్లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను అదేవిధంగా నిరుపేద ప్రజలు కడుపునిండా భోజనం చేయాలని ఉద్దేశంతో రేషన్ కార్డులకు సన్నబియ్యాన్ని ఎన్నికల హామీ లో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ ఇవ్వనప్పటికీ ప్రతి ఒక్కరు కడుపునిండా భోజనం చేయాలని సదుద్దేశంతో దొడ్డు బియ్యం దొడ్డి దారిన పోతున్నాయని సన్నబియ్యం ఇస్తే ప్రతి ఒక్క లబ్ధిదారుడు వాటిని వినియోగించుకుంటాడని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అదేవిధంగా రూ.2లక్షలు లోపు రైతులకు రుణమాఫీని ఏకతాటిన మాఫీ చేసిందని రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, గృహలక్ష్మి పథకం ద్వారా 200 యూనిట్లు లబ్ధిదారులకు కరెంటు బిల్లు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అర్హుడైన ప్రతి ఒక్క నిరుపేదకు ఇల్లు ఇవ్వాలని ఆకాంక్షతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉందని అదే విధంగా రాజీవ్ వికాస్ యోజన ద్వారా యువకులకు ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని కాంగ్రెస్ పార్టీ దీక్ష కంకణం పూనిందన్నారు. కార్యక్రమాలన్నీ ప్రజలకు తెలపాలనే ఉద్దేశంతో మే 4న సింగర్ మంగ్లీతో సౌండ్స్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు పాటల రూపంలో ప్రతి ఒక్కరికి తెలియజేయాలనే ఉద్దేశంతో సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు సపరివార సమేతంగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మే 4 సాయంత్రం ఐదు గంటలకు మంగ్లీతో స్థానిక ఎన్ఎస్పి క్యాంపూ రాజీవ్ స్టేడియంలో నిర్వహించే సౌండ్స్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ కరపత్రాన్ని విడుదల చేశారు.


సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, ఆలగడప గిరిధర్, పాతూరు ప్రసాద్, యాదగిరి రవినాయక్ రమేష్ నాయక్ మూవీస్ జానీ, జావీద్, చల్లా వెంకన్న వార్డు ఇన్చార్జులు షేక్ అబ్దుల్లా, సోమగాని శీను, బెజ్జం నాగరాజు, ఎం.ఎ.ఆరిఫ్, చక్రినాయక్, ఉబ్బపల్లి కాశయ్య, పగిళ్ల సంతోష్, విష్ణు, సోషల్ మీడియా కన్వీనర్ పాతూరు శరత్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజహరుద్దిన్ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పర్వేజ్ ఖాన్, సతీష్, బలరామకృష్ణగౌడ్ పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు త్వరగా

# చేపట్టకపోతే కఠిన చర్యలు



2

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

28 ఏప్రిల్,2025 సోమవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# మేడేను జయప్రదం చేయాలి

మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 27:- ప్రపంచ కార్మికుల దినోత్సవం అయిన మే డే ను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మేడే కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడాను కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహించారని ఎంతోమంది కార్మికుల ప్రాణ త్యాగాల ఫలితంగా కార్మికుల హక్కులు సాధించబడ్డాయని తెలిపారు. కార్మికుల హక్కులను చట్టాలను రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లుగా రూపొందించి చూస్తున్నారని విమర్శించారు కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలు అమలులోకి వస్తున్నాయని వీటిని తిప్పి కొట్టేందుకు కార్మికులు ఐక్యంగా ఉండి బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి తమ పదవులు కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నాయని మతోన్మాద కార్పొరేట్ బిజెపి విధానాల వల్ల దేశంలో కుల, మత, ప్రాంతీయ వైశమ్యాలు, దురహంకారములు పెరుగుతున్నాయన్నారు. కార్మిక వర్గ ఐక్యతకు విశాల కార్మికు ఉద్యమ ప్రయోజనాలకు అత్యంత ప్రమాదకరంగా మారాయన్నారు. కార్మికులకు కనీస వేతనం ఇరువై వేలు వేతనం అమలు చేయాలని అరులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడాల్సిన అవసరం వచ్చిందని చెప్పారు. మేడే రోజున గ్రామ గ్రామాన వాడ వాడన కార్మిక జెండాలను ఎదురవేయాలని పిలుపునిచ్చారు. మే డే రోజు సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలో జరిగే భారీ ప్రదర్శనకు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీశ్ చంద్ర, సత్యనారాయణలరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరే పల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బవాండ్ల పాండు, హమాలి వర్కర్స్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, జిల్లా నాయకులు శశిధర్రెడ్డి, వినోద్ నాయక్, ఆయూబ్, రొండి శ్రీనివాస్, నాయకులు రమణారెడ్డి, కోటిరెడ్డి, పాదురీ గోవర్ధన, దేశిరంనాయక్, రాంరెడ్డి, పిల్లుట్ల సైదులు, కోడి రెక్క మల్లయ్య, పాపిరెడ్డి, రాంచంద్రు, కృష్ణయ్య, రామారావు, వేణు, శ్రీను పాల్గొన్నారు.

# 28న నల్గొండలో జనజాతర



2

# కదం తొక్కిన గులాబీ సైన్యం కదిలిన పల్లె

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 27(నవభూమి)** పెన్ పహాడ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో గులాబీ జెండా రెపరెపలాడినాయి బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం లోని బిఆర్ఎస్ శ్రేణులు పల్లె పల్లెనా ఆదివారం బీఆర్ఎస్ జెండాలను ఆపార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గులాబీ జెండాను ఎగరవేశారు. పెన్ పహాడ్ ఒగ్గు గోపి,ధూపహాడు లో జడ వీరయ్య, ఈ సందర్భంగా దుపహాడ్ గ్రామం లో సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాకతో అన్ని రంగాలలో అభివృద్ధి జరగగా.. నేడు కాంగ్రెస్ రాకతో తెలంగాణ అంధకారం లో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆతర్వాత వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు పెన్ పహాడ్ మండల బి ఆర్ ఎస్ మాజీ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు , మాతంగి అరవిందు, ఎరకల శేఖర్, కత్తి ఉపేందర్, మద్దెల సతీష్, శంకర్, గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్, హుస్సేన్, సుధాకర్ , సామేలు, శ్రీను, విజయ్, జడ అభినవ్, నరేష్, కత్తి మహేష్, లక్ష్మీనారాయణ, వీరయ్య, సోమయ్య తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు భారీగా తరలిన శ్రేణులు

## మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 27** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం వరంగల్లోని సిల్వర్ జూబ్లీ బిఆర్ఎస్ సభకు వరంగల్ లో నిర్వహిస్తున్న నేపథ్యంలో. పురపాలక , మండల వ్యాప్తంగా సుమారు 40 వాహనాల లో 2000 మంది కార్యకర్తలు రజదోత్సవ సభకు బయలుదేరారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు నగర పురవీధుల గుండా నినాదాలు చేసుకుంటూ రజతోత్సవ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ జడ్పిటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మండల , మాజీ మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామియాదవ్, మండల పట్టణ శాఖ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి, సీతా వెంకటేష్, మండల పట్టణ ప్రధాన కార్యదర్శిలు చిలువేరు బాల నరసింహ, బండారు లక్ష్మణ్ గౌడ్, గునిగంటిమల్లేష్ గౌడ్, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు ,సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, అఖిల బలరాం ,యువజన నాయకులు చింతకింది కిరణ్ ,వేముల సుమన్, నోముల ఉపేందర్ రెడ్డి, కొయ్యడ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.







## ధాన్యం కొనుగోలు త్వరగా

# చేపట్టకపోతే కఠిన చర్యలు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 27** ధాన్యం కొనుగోలు త్వరగా చేపట్టి వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చొరవ చూపాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను హెచ్చరించారు. పురపాలక కేంద్రంలో ఆదివారం ఉదయం కురిసిన ఉదయం కురిసినకాల వర్షాలు అనే పద్యంలో ఆయన పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా జూలూరు, పోచంపల్లి పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలని ఆయన సందర్శించారు, కళా జూలూరు పిఎస్ఎస్ దాన్ని కొనుగోలు కేంద్రాలు ఇప్పటివరకు కొనుగోలు చేపట్టకపోవడంతో జూలూరు సీఈవో కు ఆయన షోకాజు నోటీసులు జారీ చేశారు వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పోచంపల్లి పిఎసిఎస్పి సందర్శించి ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ. విపరీతమైన వేసవికాలం దృష్ట ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కానీ అన్ని సౌకర్యాలు రైతులకు కల్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు, వారికి ప్రత్యేకమైన షెడ్యూల్ ఏర్పాటు చేయడంతో పాటు ఎల్లప్పుడు చల్లని నిన్ను అందుబాటులో ఉంచాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 372 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా అందులో ఇప్పటికే 3 40 పైగా దాని యొక్క కేంద్రాల ప్రారంభించామని మిగతా వాటిలో ధాన్యం రాక ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఇంకా వాటిని ప్రారంభించలేమని ఆయన అన్నారు. కాగా గన్ని బ్యాగులు, కొనుగోలు విషయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అన్ని పనులు త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఇన్చార్జి తాసిల్దార్ నాగేశ్వరరావు, డిటి బాలమణి, ఎమ్మార్ఐ వెంకట్ రెడ్డి, సీఈవో బాలెడ్డి, సిబ్బంది శ్రీధర్ తదితరులు ఉన్నారు.



యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



## మహనీయుల ఆశయ సాధన కొరకే

# 28న నల్గొండలో జనజాతర



కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరశురాములు

**మిర్యాలగూడ నవభూమి:–** మిర్యాలగూడ దేశంలో అస్పృశ్యత అంటరానితనం, కుల వివక్షత సామాజిక దోపిడీ వంటి అసమానతులపై అక్షర యుద్ధం చేసినా యోధులు మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కులవ్యక్ష వృతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడాల పరశు రాములు తెలిపారు. అదివారం స్థానికంగా జన జాతర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28న సాయంత్రం ఐదు గంటలకు నల్లగొండ పెద్ద గడియారం సెంటర్లో జరిగే పూలే అంబేద్కర్ జన జాతరలో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆటపాట మాట కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మహనీయులు ఎదుర్కొన్న కుల వివక్షతలే వారిని శక్తివంతంగా తయారు చేశాయని చెప్పారు. సమ సమాజ స్థాపన ధ్యేయంగా సామాజిక పోరాటాలకు పదును పెడుతూ కుల వివక్షతలపై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక ప్రజా సంఘాలు నాయకులు కవులు కళాకారులు మేధావులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, డా జె.రాజు, డాక్టర్ మునిర్, వెంకతప్పయ్య, ఎస్ఐ కృష్ణ, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, జిల్లా నాయకులు దేవయ్య వెంకటయ్య, దైద నాగరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎక్కడికక్కడే ఉపాధ్యాయుల సమస్యలు

**నల్లగొండ నవభూమి:–** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కాకుండా ఎక్కడికక్కడే ఉన్నాయని, ఇప్పటికే ఐదు డీఏలు, పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయని టీఎసయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన ఉద్యమ తరగతులకు హాజరై, మాట్లాడారు. పెండింగ్ బిల్లులు రెండేళ్ల నుంచి ఈ కుబేర్‌లో జమ కావడం లేదని, వెంటనే విడుదల చేయాలన్నారు. శిక్షణా తరగతుల్లో ప్రభుత్వ విద్యారంగం, శాస్త్రీయ ఆలోచన, సంఘ నిర్మాణం– నిబంధనలు, సర్వీస్ లీవ్ రూల్స్ మీద చర్చిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపునకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా పనిచేస్తున్న టీఎసయూటీఎఫ్ సంఘం ఉద్యమ తరగతుల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని అందుకోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలన్నారు. కార్యక్రమంలో టీఎసయూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాజశేఖర్‌రెడ్డి, జీ నాగమణి, జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి, ప్రధానకార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, ఉపాధ్యక్షుడు బీ అరుణ, నర్రా శేఖర్‌రెడ్డి, కోశాధికారి వద్యా రాజు, రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ నల్ల నరసింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, సీహెచ అరుణ, జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, శ్రీనివాసరెడ్డి, నరసింహ, రమాదేవి, వెంకన్న, చిన వెంకన్న, సైదులు, మురళయ్య పాల్గొన్నారు.

## రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేసి రైతుల ఇబ్బందులు తీర్చాలి

### మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రంగారెడ్డి









**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 27:-** మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామం వద్ద మోరి నెంబర్ 197, స్థంభం నెంబర్ 110వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేసి గిరిజన రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. ఆదివారం గిరిజన రైతులతో కలిసి అండర్ పాస్ ఏర్పాటు చేయడానికి రైతులు కోరుకుంటున్న 197 మిని బ్రిడ్జి తూము వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలాపురం గ్రామానికి చెందిన రైతులు రైల్వే ట్రాక్ అవతల పొలాలు ఉండటం వలన ఇంతకాలం అనేక ఇబ్బందులు పడి రాకపోకలు కొనసాగడం జరిగిందన్నారు. ఇప్పుడు డబల్ ట్రాక్ ఏర్పాటు చేస్తుండడంతో ఇబ్బందులు పెరిగే అవకాశం ఉందని, వాటిని దాటాలంటే 5 కిలోమీటర్ల దాటి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, గిరిజన రైతుల సంక్షేమార్థం ఆ ప్రాంతంలో అండర్పాస్ లేదా ఎల్సి గేట్ ఏర్పాటుచేసి రైతులను ఆదుకోవాలని వారు రైల్వే బోర్డును కోరారు. వాటి వలన రైతులు పండించే పంటకు రవాణా సౌకర్యం కలిగి అప్రమత్తంగా పంటలను సమయానికి మార్కెట్ కి తరలించే అవకాశం ఉంటుందని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవినాయక్ మండల కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, శాఖ కార్యదర్శి కృష్ణ, రూప్లా, వెంకటేశ్వర్లు, నాగు, కుమారి, హనుమా, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కాంటాల్లో వేగం పెంచాలి

**నూతనకల్, నవభూమి:-** పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వేగంగా కాంటాలు వేయాలని రైతులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చిల్పకుంట్లలోని కొనుగోలు కేంద్రంలో కాంటాలు ఆలస్యం కావడంతో రైతులు తెచ్చిన ధాన్యాన్ని పోసేందుకు స్థలం లేక ఇబ్బంది పడ్డారు. దీంతో ఆగ్రహం చెందిన రైతులు మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంటాలు ఆలస్యం కావడంతో గ్రామం నుంచి వచ్చే రైతులు తమ ధాన్యం పోయడానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆలస్యంగా కొనుగోళ్లు చేపడుతున్నారని ఆరోపించారు. ఆందోళన విషయం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీనివాసరావు రాస్తారోకో చేస్తున్న ప్రాంతానికి వచ్చి రైతులతో మాట్లాడారు. సకాలంలో కాంటాలు అయ్యేలా చర్యలు తీసుకుని, వెంటనే లోడ్ చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.



## భూభారతి చట్టం..

# రైతులకు చుట్టం

**ఆలేరు, నవభూమి:-** భూభారతి చట్టం.. రైతులకు చుట్టం అని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొ ని మాట్లాడారు. ధరణితో రైతులు పడిన ఇబ్బందులు తొలగించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టా న్ని అమల్లోకి తెచ్చి, రైతులకు అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ చట్టం అమలుకోసం అధికారులకు ప్రభు త్వం పూర్తిస్థాయి అధికారం ఇచ్చిందని, రైతులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని,కేవలం జిల్లా రెవెన్యూ అధికారులను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకో వాలన్నారు. కలెక్టర్ హనుమంతు రావు మాట్లాడు తూ భూభారతి చట్టం తీసుకువచ్చి ఎంతో మేలు చేస్తుందన్నారు. మొదట అంబేద్కర్ చిత్రపటానికి పూ లమాల లు వేసి నివాళి అర్పించారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీవో హనుమంత ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,మండల ప్రత్యేక అధికారి గోపాల్, మా ర్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పి.మదార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, నా యకులు నీలం పద్మ వెంకట స్వామి,అశోక్, ప్రశాంత్, వెంకటేశ్వర రాజు,ఎజాజ్, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు. రైతులకు అండగా భూభారతి చట్టం గుండాల: ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టం రైతులకు అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిల య్య అన్నారు. మండల కేంద్రంలో భూ భారతిచట్టంపై కలెక్టర్‌తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ తగాదాలు పరిష్కరించి రైతుకు




శాశ్వతంగా హక్కు ఉండేలా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ ద్యావ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. 'భూభారతి'పై అవగాహన పెంచుకోవాలి బీబీనగర్: భూభారతి చట్టంపై ప్రతీఒక్కరు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ హనుమంతరావు, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం బీబీనగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద భూ భారతి చట్టంపై రైతులు, ప్రజలకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తహసీల్దార్, ఆర్డీవో స్థాయిలోనే భూ సమస్యలు సత్వరమే పరిష్కారమయ్యే విధంగా భూ భారతి కొత్త చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. ఇది భూముల హక్కుదారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ధరణి చట్టంలో రికార్డుల సవరణకు నియమం ఉండేది కాదని, తప్పుల సవరణకు కోర్టులకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. భూ భారతి చట్టంలో భూ రికార్డుల సవరణకు నియమాలను పొందుపరిచారని చెప్పారు. భూ యజమానుల హక్కుల రికార్డులు కొత్త చట్టంతో మరింత పటిష్టం కానున్నాయన్నారు. భూముల సర్వే కోసం ప్రభుత్వం సర్వేయర్లను నియమించనుందన్నారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఉమ్మడి నల్లగొండ జడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణగౌడ్, ఇన్‌చార్జి తహసీల్దార్ భగత్, నాయకులు శ్యాంగౌడ్, నరేందర్ రెడ్డి, బాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, పెంటయ్య గౌడ్, నిఖిల్ రెడ్డి, వెంకటేశ్ గౌడ్, బస్వయ్య పాల్గొన్నారు.

# దైవచింతనతో జీవితం ధన్యం

**మఠంపల్లి, నవభూమి:-** దైవచింతనలో గడిపే వారి జీవితం ధన్యమని, వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా తీరుతాయని శుభవార్త దేవాలయ విచారణ గురువు పసల మార్టిన్ అన్నారు. దక్షిణ తెలంగాణలోనే అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన మఠంపల్లి శుభవార్త దేవాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న వార్షిక వేడుకలు శనివారం పెద్దలపూజతో ముగిసాయి. ఉదయం 7గంటలకు క్రైస్తవ కుటుంబాలలో మరణించి వారి కోసం దివ్యబలిపూజ(పెద్దల పూజ)ను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచారణ గురువు మాట్లాడుతూ లోక రక్షణార్థమే ఏసు జననం అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో పనిచేయాలని, తోటి వారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు.రెండు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు, క్రైస్తవులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఫాదర్లు సలిబండ్ల బాలశౌరి, బాల్‌రెడ్డి, కాకుమాను రాజు, అల్లంబాల, రాజేష్, సబాస్టిన, చర్చి పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అట్టహాసంగా ఎద్దులపందేలు ప్రారంభం శుభవార్త దేవాలయ వార్షిక వేడుకల సందర్భంగా శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ- ఆంధ్రప్రదేశ రాష్ట్రాల స్థాయి ఎద్దుల బండలాగు బలప్రదర్శన పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను దేవాలయ విచారణ గురువు మార్టిన పసల, మఠంపల్లి మాజీ సర్పంచ ఆదూరి కిషోర్‌రెడ్డిలు ప్రారంభించారు. మొదటిరోజు నాలుగు పండ్ల విభాగంలో 11 జతల ఎద్దులు పాల్గొన్నాయి. పెద్దఎత్తున ప్రేక్షకులు, అభిమానులు రాకతో వీవీ మైదానం కిటకిటలాడి పండుగ వాతవరణం నెలకొంది. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు గాదె జయభారతరెడ్డి, ఫాదర్ వినోద్‌రెడ్డి, ఆదూరి మధుసూదనరెడ్డి, శౌరెడ్డి, జడ్డు జలబాల్‌రెడ్డి, కె.చిన్నపురెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలశౌరెడ్డి, గాదె పవనరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రంజితరెడ్డి, సిస్టర్ రూబీ, సుజాత, అలంబాల్‌రెడ్డి, అంతోనరెడ్డి, లూర్దురెడ్డి, చర్చిపెద్దలు, సంఘంసభ్యులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా సైదానాయక్



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 27:-** తెలంగాణ రాష్ట్ర ఎస్ఎఫ్ఐ 5వ మహాసభల్లో నూతన రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మిర్యాలగూడ డివిజన్ నుండి కుర్ర సైదా నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సైదానాయక్ జిల్లా సహాయ కార్యదర్శిగా, మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శిగా పని చేశారు.

## రజతోత్సవానికి గులాబీ దళం

**నల్లగొండ) నవభూమి:-** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణు లు సిద్ధమయ్యాయి. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో ఆదివారం జరిగే ఈ సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి లక్షమంది వరకు తరలివెళ్లేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. సభ అనంత రం పార్టీ సం స్థాగత పదవులు భర్తీచేసే అవకాశం ఉండటంతో ఆ శావహులంతా పెద్ద సంఖ్యలో జనసమీకరణ చేస్తున్నారు.రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి నే తృత్వంలో మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలంతా ఇప్పటికే గ్రామస్థాయి మొదలు నియోజకవర్గ స్థాయి వరకు సన్నాహక సమావేశాలు పూర్తిచేశారు. రజతోత్సవసభ పూర్తయ్యాక పార్టీని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి, రాష్ట్ర కార్యవర్గంవరకు సంస్థాగతంగా కమిటీలు ఏర్పాటు చేయాలని ఇప్పటికే నిర్ణయించారు. దీంతో ఈ సభను విజయవంతం చేయడం ద్వారా పార్టీలో తమ స్థానాన్ని పదిలపరచుకోవాలని, అధిష్ఠానం దృష్టి లో పడడం ద్వారా పార్టీ పదవు లు దక్కించుకోవాలని క్యాడర్ సన్నద్ధమవుతోంది.ఆదివారం ఉదయం నుంచే రజతోత్సవ సభకు వెళ్లేందుకు వీలుగా ఇప్పటికే వాహనాలను బుక్ చేసుకోగా, శనివారం మధ్యా హ్నం నుంచే ఉమ్మడి జిల్లా లో బీఆర్ఎస్ రజతోత్సవ సందడి మొదలైంది.ఉమ్మడి జిల్లా నుంచి లక్ష మంది..బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి సుమారు లక్షమంది తరలివెళ్లేలా పార్టీనేతలు సన్నాహాలు చేశారు. ప్రధానంగా సూర్యాపేట, తుంగతుర్తి, ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల నుంచి 50వేల మంది వెళ్లేలా ఏర్పాట్లు చేయగా, మిగిలిన నియోజకవర్గాల నుం చి మరో 50వేల మంది సభకు వెళ్లేందుకు వీలుగా వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ బస్సులతో పాటు కార్లను ఇప్పటికే అందుకు బుకింగ్ చేశా రు. ఉదయాన్నే బయలుదేరి వెళ్లేలా, మార్గమధ్యలోనే మ? ధ్యాహ్న భోజనాలు చేసేలా ఏర్పాట్లు చేసినట్లు పార్టీ నా యకులు తెలిపారు. ప్రధానంగా యువత, మహిళలు పెద్దసంఖ్యలో సభకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. మాజీ మంత్రి జగదీషరెడ్డితో పాటు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాల వారీగా సభకు వెళ్లే ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ప్ర? దానంగా రవాణాపరంగా ఇబ్బందులు లేకుండా చూడాల ని, ముందుగా నిర్ణయించుకున్న మార్గాల్లోనే వాహనాలు వెళ్లాలని ఇన్‌చార్జీలకు స్పష్టంగా సమాచారం ఇచ్చారు.గుర్తింపునకు అవకాశంగా భావిస్తున్న క్యాడర్ పార్టీ ఏర్పాటై 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఏర్పాటు చేస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేయడంలో తమ కృషిని చాటుకోవడం ద్వారా పార్టీ అధిష్ఠానం దృష్టిలో పడేలా నాయకులు పనిచేస్తున్నారు. సభ కు వాహనాలు, జనసమీకరణ బాధ్యతలను మాజీ ఎమ్మెల్యేలే చూస్తున్నా, వీలైనంత ఎక్కువ మందిని తరలించడంలో వారికి తోడ్పాటుగా ఉండేలా క్యాడర్ పనిచేస్తోంది. ఈ సభ ముగిశాక గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పార్టీ కమిటీలు, అనుబంధ సంఘాల కమిటీల నియామకాలు.

# రేషన్‌కార్డులు వస్తున్నాయ్!



**యాదాద్రి నవభూమి:-** పేదలు ఏళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్‌కార్డుల మంజూరు ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. అందులో భాగంగా ఆహారభద్రతా కార్డుల మంజూరు పత్రాలను జారీచేస్తోంది. ఆ తరువాత కార్డులను ముద్రించి ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. యాదాద్రి జిల్లాలో 419 కుటుంబాలకు నూతన ఆహారభద్రతా కార్డుల మంజూరు పత్రాలను జారీ చేసింది. సూర్యాపేట జిల్లాలో సుమారు 1050 కిపైగా మంజూరు పత్రాలను జారీ చేసింది.ఉమ్మడి రాష్ట్రంలో స్థానికత గుర్తింపుతో పాటు పలు ధ్రువీకరణ పత్రాలను రేషన్‌కార్డు ఆధారంగా జారీచేసేవారు. ప్రస్తుతం ఆధార్‌కార్డు మాదిరిగానే ఉమ్మడి రాష్ట్రంలో జారీచేసిన తెల్ల రేషన్‌కార్డులు బహుళ ప్ర యోజనాలకు (మల్టీపర్పస్) ఉపయోగపడేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ కార్డులు కేవలం నిత్యావసర సరుకుల పంపిణీకి మాత్రమే పరిమితమైంది. గత ప్రభుత్వం రేషన్‌కార్డులను రద్దు చేసి, వా టి స్థానంలో ఆహారభద్రతా కార్డులను పంపిణీ చేయాలని నిర్ణయించినా, అవి జారీ కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అర్హులకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా ఆరు గ్యారెంటీలకు దరఖాస్తులు తీసుకునే సమయంలో ప్రజల నుంచి రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు కూడా తీసుకుంది. ఒక్క యాదాద్రి జిల్లాలో పలు పథకాల కింద 2లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. అందులో రేషన్‌కార్డుల కోసం సుమారు 25వేలకు పైగా దరఖాస్తులు ఉన్నాయి. అయితే వీటిని పరిశీలించి, గ్రామాల్లో అధికారులు విచారించిన తర్వాత అర్హులైన వారికి రేషన్‌కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అధికారులు విచారణ చేపట్టి లబ్ధిదారుల జాబితాను రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. ప్రస్తుతం యాదాద్రి జిల్లాలో కొత్తగా 419 కుటుంబాల కు ఆహారభద్రతా కార్డులు మంజూరు పత్రాలు జారీ చేసింది. సూర్యాపేట జిల్లాలో 1050కి పైగా మంజూరయ్యాయి. అదేవిధంగా 10వేలకు పైగా దరఖాస్తులు గతంలో ఉన్న రేషన్‌కార్డుల్లో నూతన కుటుంబ సభ్యు ల పేర్ల నమోదుకు వచ్చాయి. వాటిని సైతం అధికారు లు విచారించి పేర్లు నమోదు చేస్తున్నారు. నూతన కార్డుదారులకు మే నెల నుంచి సన్న బియ్యం పంపిణీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.పదేళ్ల తరువాత...ప్రభుత్వం ఆహారభద్రతా కార్డుల కింద కుటుంబంలోని మూడేళ్ల వయసు దాటిన వారందరికీ ఆరుకిలలో చొప్పున ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేస్తోంది. గత ప్రభుత్వం ఆహారభదత్ర కార్డులుగా పేరు మార్చినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. త్వరలోనే కొత్త కార్డులను పంపిణీ చేస్తామని గత ప్రభుత్వం ప్రకటించినా, 2,16,904 రేషన్‌కార్డుదారులు ఇప్పటివరకు కాగితాలను జీరాక్స్ చేయించుకుని బియ్యం, ఇతర సరుకులు తీసుకుంటున్నారు. గత సర్కారు కార్డు జారీ ప్రక్రియను వాయిదాలతోనే సరిపెట్టింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ ప్రభుత్వంలోనైనా కార్డులు ముద్రిస్తారని లబ్ధిదారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వం ప్రతినెలా లబ్ధిదారులకు బియ్యం అందిస్తున్నప్పటికీ, కార్డుల జారీలో జాప్యం జరుగుతోంది. గతంలో డిజిటల్ కార్డులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే కార్డుల జారీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ ప్రభుత్వంలోనైనా కొత్తగా ఆహారభద్రతా కార్డులు అందుతాయనే ఆశతో ప్రజలు ఉన్నారు.జిల్లాలో 2,17,323 కార్డులు ఉమ్మడి జిల్లాలో 2015 నుంచి ఈ- పాస్ విధానం ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్నారు. కొవిడ్-19 సమయం నుంచి ఆహారభద్రతా కార్డుదారులకు ప్రతీ సభ్యుడి కి 6కిలోల చొప్పున ఉచితంగా బియ్యాన్ని పం పిణీ చేస్తున్నారు. యాదాద్రి జిల్లాలో మొత్తం 2,16,841 ఆహారభద్రతా కార్డులు ఉండగా, వీటి లో 13,734 అంత్యోదయ కార్డులు ఉన్నాయి. జిల్లా లో మొత్తం 515 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. ప్రతినెలా 4216.320 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. అంత్యోదయ కార్డుదారులకు 13.734 మెట్రిక్ టన్నుల చక్కెర పంపిణీచేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తోంది. కొత్తగా మంజూరైన కార్డులతో కలిపి రేషన్‌కార్డుల సంఖ్య 2,17,323కు చేరింది. గతంలో రేషన్ దుకాణాల ద్వారా చక్కెర, గోధుమలు, కందిపప్పు, చింతపండు, కారంపొడి, పుసుపు, ఉప్పు, గోధుమపిండి, కిరోసిన్ తదితర నిత్యావసర వస్తువులు పంపిణీచేసింది. ప్రస్తుతం ఇవన్నీ నిలిచిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వీటి పంపిణీపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.మే నుంచి కొత్త లబ్ధిదారులకు సన్నబియ్యం జి.వీరారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ యాదాద్రి ప్రభుత్వం కొత్తగా రేషన్‌కార్డులు జారీచేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జిల్లా వ్యాపంగా వచ్చిన దరఖాస్తుల్లో 149 కుటుంబాలకు నూతనంగా కార్డు మంజూరీ పత్రాలు జారీచేశాం. మే నేల నుంచి కొత్తగా మంజూరైన ఆహారభద్రతా కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నాం. ఈ మేరకు రేషన్‌డీలర్ల వారీగా లబ్ధిదారుల జాబితాను రూపొందించి, స్థానిక తహసీల్దార్‌కు సమాచారం అందించాం. జిల్లాలో సన్న బియ్యం పంపిణీ పకడ్బందీగా చేపడతాం.

# ప్రభుత్వాన్ని కూలుస్తామన్న వ్యాఖ్యలపై స్పందించిన కొత్త ప్రభాకర్ రెడ్డి

**సిద్దిపేట, నవభూమి :** రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ తాను ఎక్కడా చెప్పలేదని దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయా వర్గాల వారు తమ దృష్టికి తెచ్చిన అంశాలను తమ కార్యకర్తల సమావేశం లో మాట్లాడుకున్నామని ఆయన వివరించారు. మంగళవారం సిద్దిపేటలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..ఏబీఆర్ ఆంధ్రజ్యోతి ఛానెల్‌తో మాట్లాడుతూ.. ఏడాదిన్నరగా అన్ని రంగాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని.. దాని ఫలితమే ప్రభుత్వంపై ఈ అసంతృప్తి అని ఆయన అభివర్ణించారు. అయితే తాను బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆత్మనే.. తానే కాదు పార్టీలోని శ్రేణులంతా కేసీఆర్ ఆత్మేనని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఇక ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు ఉండాలని తమ పార్టీ అధినేత కేసిఅరే ఆకాంక్షించారన్నారు. ఎందుకంటే.. వారిపై వచ్చే వ్యతిరేకత మరో పదిహేను, ఇరవై ఏళ్ళు వరకు బిఆర్ఎస్ ఆధికారానికి ఉండడానికి ఎటువంటి ఢోకా ఉండదని తమ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పారని వివరించారు. తమ బాస్ కాంగ్రెస్ పార్టీ నేతలను ఐదేళ్లు పాలించాలని కోరుకుంటే తాము మాత్రం కూలుస్తామని ఎందుకంటామని ఆయన ఎదురు ప్రశ్నించారు. గజ్వేల్ ఇంచార్జ్‌గా తాను ఏడేళ్లు ఉన్నాను.. దీంతో ఆ సమయంలో సీఎం కేసీఆర్ సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని వివరించారు.రాష్ట్రంలో భూ అక్రమాలపై ఎలాంటి చర్యలకైనా



తాను సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. ప్రభుత్వం మిది.. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రి పొంగులేటి సహా, అందరు మంత్రుల అవినీతిని వెలికితీయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మంచి చేస్తే అభినందిస్తాం.. కృతజ్ఞతలు చెబుతాం.. మాకు నిధులు ఇవ్వకుంటే మాత్రం నిలదీస్తామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కుండ బద్దలు కొట్టారు. మల్లన్నసాగర్ నిర్మాణానికి త్యాగం చేసింది తమ దుబ్బాక నియోజకవర్గ ప్రజలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.14 గ్రామాలు నిండా మునిగాయని.. తమకు నెత్ తిమీద నీళ్ళ కుండా ఉన్నా తాగు, సాగు నీళ్ళు మాత్రం రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి నుంచి కాలువలు తవ్వకుని వేరే ప్రాంతాలకు, జిల్లాలకు నీరు తీసుకుంటుంటే తాము మాత్రం చేతులు ముడుచుకొని కూర్చుంటామా ? అని ప్రశ్నించారు. అభివృద్ధి నిధులు బడ్జెట్ సమయంలోనే ప్రతి నియోజకవర్గానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇదే అంశాన్ని అసెంబ్లీలో తమ లాంటి ఎమ్మెల్యేలమంతా నిలదీస్తామని స్పష్టం చేశారు.దుబ్బాక ఎమ్మెల్యే వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి పొంగులేటి..మరోవైపు రేవంత్ రెడ్డి సర్కార్‌ను కూల్చి వేస్తామంటూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఉదయం స్పందిస్తూ.. అధికార దాహంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి అంటే కేసీఆర్ ఆత్మ అంటూ ఆరోపించారు. కేసీఆర్ మాటలనే కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌తో భూములను అక్రమంగా దోచుకుని.. వారి అనుయాయులకు కట్టబెట్టారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అక్రమంగా దోచుకున్న భూములను తమ ప్రభుత్వం.. వెనక్కి తీసుకుంటుందని బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారని మంత్రి పొంగులేటి తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వంలో అక్రమ సంపాదనతో లాభపడ్డ నేతలే తమ ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనాలని వారు చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతల తాటాకు చప్పుళ్లకు తాము భయపడమని వారికి వార్నింగ్ ఇచ్చారు. తప్పు చేసిన వారికి సంకెళ్లు వేసి తీరుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఎంతమందిని కొంటారో కొనాలంటూ వారికి సవాల్ విసిరారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చి ఆ కుర్చీలో కూర్చోవాలని ఎద్దేవా చేశారు.